**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:26.04.2026** **సమయం:13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రైతుల నుండి ఆధునిక ఆవిష్కర్తల వరకూ ప్రతి ఒక్కరికి భారతదేశ పౌర అణు కార్యక్రమం ఎంతో సహాయపడిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మన్ కీ బాత్ ప్రసంగంలో కొనియాడారు.
2. గణతంత్ర దినోత్సవాల్లో ముఖ్యమైన బీటింగ్ రిట్రీట్ సంగీతం, మొదటిసారి వేవ్స్ ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చిందని ప్రధానమంత్రి చెప్పారు.
3. రాష్ట్రంలో జనాభా గణన – 2027ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ ఉదయం అధికారికంగా ప్రారంభించారు.
4. బలహీన వర్గాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు వంద శాతం సబ్సీడితో కుట్టుమిషన్లు అందజేయనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

.....................................................

**MKB భారత అణుశక్తి**

రైతుల నుండి ఆధునిక ఆవిష్కర్తల వరకు ప్రతి ఒక్కరికీ భారతదేశ పౌర అణు కార్యక్రమం ఎంతో సహాయపడిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. శాస్త్రవేత్తల కృషి ఫలితంగా మన పారిశ్రామిక వృద్ధికి, ఇంధన రంగానికి, ఆరోగ్య సంరక్షణ రంగానికి ఎంతో ప్రయోజనం లభించిందని చెప్పారు. ప్రధానమంత్రి తన మనసులోని మాటను ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 133వ సంచిక ఈ ఉదయం ఆకాశవాణిలో ప్రసారం అయ్యింది. తమిళనాడులోని కల్పక్కంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం భారతదేశ అణుశక్తి

ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయి అని, అంతేకాకుండా ఈ అణు రియాక్టర్ రూపకల్పన పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో జరగడం విశేషం అని ప్రధాని అన్నారు.

**బైట్ – పీఎం ఎంకెబి అణు రియాక్టర్**

**.....డెస్క్**

**MKB పవన శక్తి**

పవన శక్తి భారతదేశ అభివృద్ధిలో ఒక కొత్త గాథను లిఖిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. దేశ పవన శక్తి ఉత్పాదన సామర్థ్యం ఇప్పుడు 56 గిగావాట్లను దాటిందని, కేవలం గడిచిన ఒక్క సంవత్సరంలోనే దాదాపు 6 గిగావాట్ల కొత్త సామర్థ్యాన్ని అదనంగా సాధించిందని ప్రశంసించారు. పవన శక్తి సామర్థ్యంలో భారతదేశం ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉండటం వెనుక మన ఇంజనీర్ల కృషి, యువత పట్టుదల ఉందని కొనియాడారు. "ఇది దేశ సామూహిక సంకల్పానికి ప్రతీక"గా నరేంద్రమోదీ అభివర్ణించారు.

**బైట్ - పీఎం ఎంకెబి పవనశక్తి**

**.....డెస్క్**

**MKB జనగణన**

ప్రపంచంలోనే అతిపెద్ద జనగణన కార్యక్రమం ఇప్పుడు మనదేశంలో జరుగుతోందని, ఇది కేవలం ప్రభుత్వం పని మాత్రమే కాదని, అందరి బాధ్యత అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఈసారి డిజిటల్ రూపంలో స్వీయ గణన ద్వారా తమకు వీలైన సమయంలో ఎవరికి వారే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు.

బైట్ - పీఎం ఎంకెబి జనగణన

**....డెస్క్**

**MKB బీటింగ్ రిట్రీట్ వేవ్స్ ఓటీటీ**

గణతంత్ర దినోత్సవాల్లో ముఖ్యమైన "బీటింగ్ రిట్రీట్ సంగీతం" మొదటిసారి "వేవ్స్ ఓటీటీ"లో అందుబాటులోకి వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. అద్భుతమైన సంగీతంతో పాటు ఉత్సాహభరితమైన విన్యాసాలతో అందరినీ ఆకర్షించే ఈ కార్యక్రమంలో వైమానిక దళ

బృందం 'సిందూర్ ఫార్మేషన్'ను ప్రదర్శించిందని, నౌకా దళ బృందం 'మత్స్య యంత్ర ఫార్మేషన్'ను ప్రదర్శించిందని చెప్పారు. అలాగే, సైనిక బృందం 'వందేమాతరం' 150 సంవత్సరాలను, క్రికెట్‌లో భారతదేశం సాధించిన విజయాన్ని కూడా ప్రదర్శించిందని ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.

**బైట్ – పీఎం ఎంకెబి బీటింగ్ రిట్రీట్**

**.....డెస్క్**

**MKB బుద్ధ పూర్ణిమ**

మే నెలలో పాఠశాల విద్యార్థులు తమ సెలవులను పూర్తిగా ఆస్వాదించాలని, కొత్త విషయాలు నేర్చుకోవడానికి ప్రయత్నించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. అలాగే, ఈ వేసవి కాలంలో ప్రజలందరూ ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించాలని ప్రధాని పిలుపునిచ్చారు.

**బైట్ – పీఎం ఎంకెబి బుద్ధ పూర్ణిమ**

**.....డెస్క్**

**కిషన్ రెడ్డి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ 133వ ఎపిసోడ్ ను హైదరాబాద్ లోని సోమాజిగూడలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

....డెస్క్

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనలను తెలియజేశారు.

**BYTES..........**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పున: ప్రసారమవుతుంది.

**జనగణన గవర్నర్**

జన గణన ప్రణాళిక, సుపరిపాలన, వనరుల సమాన పంపిణీకి పునాది అని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని లోక్ భవన్ లో ఈ ఉదయం ఆన్‌లైన్ లో స్వీయ-నమోదు ద్వారా తన వివరాలను నమోదు చేసి, తెలంగాణలో జనాభా గణన 2027 కార్యక్రమాన్ని గవర్నర్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ సందేశం ఇస్తూ... కచ్చితమైన సమాచారం, లక్షిత సంక్షేమ పథకాలను రూపొందించడానికి , జాతీయ పురోగతిని సమర్ధవంతంగా అంచనా వేయడానికి ప్రభుత్వానికి జనగణన వీలు కల్పిస్తుందన్నారు.

**బైట్ - గవర్నర్**

**.....డెస్క్**

**కుట్టుమిషన్లు**

బలహీన వర్గాల్లోని మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి ప్రతి నియోజకవర్గానికి వెయ్యి మంది మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లు 100 శాతం సబ్సిడీ తో మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. పథకం అమలుపై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఉదయం సమీక్ష నిర్వహించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

......డెస్క్

**గుత్తా జనాభా**

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 2026-2027 జనాభా లెక్కల నమోదు కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి వచ్చిన అధికారులకు తనతో పాటు.. కుటుంబ సభ్యుల వివరాలను ఆయన అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్, డిప్యూటీ కమిషనర్ ఎస్.శంకర్ తదితరులు ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు విధిగా జనాభా లెక్కల నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

.....డెస్క్

పొన్నం

జనగణనలో భాగంగా హైదరాబాద్ లోని మంత్రుల క్వార్టర్స్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల సమక్షంలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలందరూ సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలని సూచించారు. ఈరోజు తెలంగాణలో ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. తెలంగాణ దేశంలోనే పారదర్శకంగా నెంబర్ 1 గా ఉండేలా ప్రజలందరూ సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

**.....డెస్క్**

**సీతక్క**

మహిళా సంఘు సభ్యుల్లో ఎవరూ నిరక్షరాస్యులుగా మిగలకుండా చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రకటించారు. హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో జరిగిన సెర్ప్ సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... మహిళా సభ్యుల విద్యార్హతలను గుర్తించి ఎడ్యుకేషన్ ప్రొఫైల్స్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

......డెస్క్